


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 2 అక్టోబర్ 2025 - పేజీలు 8




## బంగారు కుటుంబాలతో చీఫ్ విప్ జీవీ దంపతుల దసరా వేడుకలు

### శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

**వినుకొండ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చిన పీ-4లో భాగంగా దత్తత తీసుకున్న బంగారు కుటుంబాల మధ్య ఘనంగా దసరా వేడుకలు చేసుకున్నారు వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు - లీలావతి దంపతులు. నూజెండ్ల మండలం కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీలోని 60 బంగారు కుటుంబాలకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అందరికీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమితో అభివృద్ధి శకం : ఎమ్మెల్యే నసీర్

- గత ఐదేళ్లలో అంతా విధ్వంసం
- కనీసం రోడ్లు కూడా లేని దుస్థితి
- అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు
- డీఎస్ నగర్ లో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అభివృద్ధి శకం ఆరంభమైందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక డీఎస్ నగర్ లో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఈ ప్రాంతాలకు రావాలంటే కనీసం ఆటోవాలాలు కూడా భయపడే పరిస్థితి ఉండేదని, రోడ్లు అధ్వానంగా మారాయని పేర్కొన్నారు. గుంతలు కూడా పూడ్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. కేవలం ఏడాది కాలంలోనే అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో చాకలి గుంట అభివృద్ధి చేపట్టామని, నల్లచెరువు వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎస్టీ కాలనీలో రోడ్లు నిర్మించామని, నిర్మల్ కాలనీలో డ్రెయిన్ విస్తరణ చేపట్టామని తెలిపారు. పీకల వాగు అవుట్ ఫాల్ కు సంబంధించిన పనులు త్వరలోనే చేపడతామని చెప్పారు. కబాడీగూడెంలో స్టోమ్ డ్రెయిన్లను పునర్నిర్మిస్తామన్నారు. ప్రాంతాల వారీగా ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి, మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య, జాగర్లమూడి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ చల్లా ఆంజనేయ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు వహీద్, మహమ్మదా, కలాం,బాజీ, వంగర ఏడుకొండలు, ముసలయ్య, రవి, నాగేశ్వరరావు, వేముల శ్రీను, మాసూం, నాయకులు పాల్గొన్నారు.



## విజయదశమి శుభాకాంక్షలు

**గుంటూరు మేజర్ న్యూస్:** విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలను నింపాలని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు ఆకాంక్షించారు. గురువారం విజయదశమి సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ నగర ప్రజలు జీఎంసి అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు చేపట్టిన ప్రతి పనిలోనూ విజయాలు సాధించి, సుఖసంతోషాలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని వారు తెలిపారు.









# మండాది గ్రామంలో జీఎస్టీపై అవగాహన - పెన్షన్ల పంపిణీ



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం మండాది గ్రామంలో ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ధరలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి ప్రత్యేకంగా గ్రామస్థులకు వివరాలు తెలియజేస్తూ, ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు సాధారణ ప్రజలకు మేలు కలిగేలా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు పెన్షన్లు అందుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీడీఓ ప్రసాద్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల పాపిరెడ్డి పాల్గొని, ప్రజలతో కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాట్లాడారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రోస్సవాలు

**– ఆకట్టుకున్న బొమ్మల కొలువు**



**తెనాలి, మేజర్ న్యూస్ :** సంస్కృతి, సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్థానిక రామలింగేశ్వర పేటలోని శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో దసరా మహోత్సవాలు కనులు పండుగ కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో బొమ్మల కొలువు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో హరిప్రసాద్ మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మంలో భాగంగా ఆలయంలో బొమ్మలు కొలువును ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆలయంలోని అమ్మవారిని మహిషాసుర మర్దిని గా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమం సహకరించిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. విశాలక్ష్మి, సుజాత, ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో బొమ్మల కొలువు సుందర మనోహరంగా ఏర్పాటు చేశారన్నారు. రెండు రోజు పాటు ఆలయ ప్రాంగణంలో బొమ్మలకొలువు ఉంటుందని ఈవో హరిప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వడ్లమూడి రాఘవేంద్ర శివ వరప్రసాద్, స్థానికులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిషశురామర్ధిని దేవి గా అమ్మవారు



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు బుధవారం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానం (శివాలయం) లో శ్రీ అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీ మహిషశురామర్ధిని దేవిగా అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తదనంతరం పెదనందిపాడు భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని అర్చకులు బట్టు స్వామి పట్టాభి, రమణ లు అమ్మవారిని శ్రీ మహిషశురామర్ధిని దేవిగా అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు

**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా ఉత్సవాలలో భాగముగా బుధవారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు పర్యవేక్షణలో ఉదయం సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనములు, పంచగవ్యప్రాశన, మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు, సాయంత్రం శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచహారతులు, ఆలయ ప్రదక్షణ, తీర్థప్రసాదములు వినియోగము జరిగినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. యాగశాల నందు భక్తులు రుద్ర, చండీ హోమములు జరిపించుకున్నారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు అన్నప్రసాదము స్వీకరించినారు. ఉభయదాతలు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా బుధవారము సాయంత్రం గం. 5.30 నుండి సి. హెచ్. సుబ్రహ్మణ్యం వారిచే భజనా కాలక్షేపము, నటేశ కూచిపూడి కళాక్షేత్రం, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యము, ఉషోదయ నాట్యమండలి, చెరుకుపల్లి వారిచే భూకైలాస్ పూర్తి నాటకం భక్తులను రంజింపజేసినవి. ఉత్సవాల చివరి రోజు బుధవారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారని గురువారముతో దసరా మహోత్సవములు ముగుస్తాయని ఆలయ ఉపకమీషనరు తెలిపారు. శరన్నవరాత్రులలో చివరిరోజు గురువారము ఉదయం గం. 10.30ని. లకు పూర్ణాహుతి, సాయంత్రం గం. 4.30 లకు శమీపూజ జరిగిన అనంతరము శ్రీ స్వామి వారి అమ్మవార్ల గ్రామోత్సవము అత్యంత వైభవోపేతముగా మేళతాళములతో జరుగునని కావున భక్తులెల్లరు ఈ కార్యక్రమములలో పాల్గొని అమ్మవారి శ్రీ స్వామి వారి కృపకుపాత్రులు కాగలరని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# నరసరావుపేటలో అట్టహాసంగా సామాజిక పెన్షన్ల పంపిణీ

**– 6 వేల మందికి రూ. 5 కోట్లు పంపిణీ**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ 1న ప్రారంభమైన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో అసలు పండుగలా మారింది. తెల్లవారుజాము నుంచే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లను స్వయంగా చేతిలో అందజేశారు. వాలంటీర్ల సహకారం లేకుండానే ఈ పంపిణీ విజయవంతంగా జరిగిందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు మరో ఉదాహరణ అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు నియోజకవర్గంలోని దాదాపు 6 వేల మంది ప్రయోజనాలకు మొత్తం రూ. 5 కోట్ల పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశామని ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. ప్రతి ఒక్కరికీ నెలవారీ పెన్షన్లు, మా ప్రజల జీవనోపాధికి బలమైన మద్దతుగా నిలుస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా 63.50 లక్షల మందికి రూ. 2,745.50 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం అద్భుతంగా సాగుతోంది. మా నియోజకవర్గంలో కూడా ఇదే ఉత్సాహంతో పంపిణీ పూర్తి చేశాం అని ఆయన అన్నారు నరసరావుపేట పట్టణంలోని 28వ, 30వ వార్డుల్లోని ఏనుగు బజార్ ప్రాంతంలో ప్రత్యేకంగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, అక్కడి ప్రజల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేశారు. ప్రతి ఒక్కరినీ సంతోషపడేలా చేశాం. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ముఖాల్లో కనిపించిన సంతోషం మాకు అతి పెద్ద పురస్కారం. రాష్ట్రంలో వాలంటీర్ల సహాయం లేకుండా ఈ పంపిణీ విజయవంతమవడం మా ప్రభుత్వం



సామర్థ్యానికి నిదర్శనం అని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ చేశారు. "ప్రజల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ పెన్షన్ పథకం ద్వారా మా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి మద్దతు అందుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అని ఎమ్మెల్యే అరవింద బాబు హామీ ఇచ్చారు.

# పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒక వరం

**– పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**– వెల్దుర్తిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో జూలకంటి అక్కిరెడ్డి**





**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు స్వయంగా పింఛన్లు అందజేస్తూ గ్రామస్తులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు ఒక వరమని, రాష్ట్రంలోని నిరు పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం గ్రామ పెద్దలను కలిసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ సర్పంచ్ కేశిరెడ్డి వెంకటరెడ్డి, జూలకంటి పెద్ద వెంకటరెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, అలావుల శ్రీనివాసరెడ్డి, పులుసు వీరారెడ్డి, పులుసు గురవారెడ్డి, కోట్ల శ్రీనివాసరెడ్డి, పులుసు వేమారెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**– గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గుంటూరు జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన బుధవారం మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లను పరిశీలించి స్థానిక పోలీసు సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం ఎస్పీ వకుల్ జిందాల్ మీడియాతో మాట్లాడుతూ భూ కబ్జాలు, సెటిల్మెంట్లు, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. మంగళగిరి పరిధిలో గంజాయి సమస్య, ట్రాఫిక్ సమస్యలను ప్రధానంగా గుర్తించామని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం వంటి చర్యలతో ఇతరులకు అసౌకర్యం కలిగిస్తే కఠినంగా వ్యవహరించడం తప్పదని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతల భంగానికి కారణమయ్యే వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని ప్రజలను ఎస్పీ కోరారు. రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలపై సమీక్షించి, సంబంధిత అధికారులతో చర్చించినట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకోవాలని సూచనలు చేసినట్లు తెలిపారు. రాబోయే నియామకాలలో సిబ్బంది కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పోలీసులు ప్రజలకు దగ్గరగా ఉండాలని, స్నేహభావంతో మెలగాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవడమే మా ప్రధాన కర్తవ్యం అని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు.

# స్ఫూర్తిదాయకం... కేవీ విద్యా విధానం

– స్వచ్ఛతను చేసి చూపిస్తున్న కేవీ విద్యార్థుల తీరు అభినందనీయం
– కూటమి నాయకులు దరువురి నాగేశ్వరరావు





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మాటలు చెప్పటం, ఉపన్యాసాలు చేయటం కంటే ఆలోచనలను ఆచరణలో పెట్టడం స్ఫూర్తివంతమని కూటమి నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ దరువురి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేంద్రీయ విద్యాలయంలో స్వచ్ఛతా పఖ్వాడా మహా ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానాచార్యులు జగదీష్ కుమార్ గుప్తా నేతృత్వంలో 15 రోజుల స్వచ్ఛతకార్యక్రమం విజయవంతం అయ్యింది. ముందుగా పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమములో దరువురి స్వయంగా ఆవరణలో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా దరువూరి మాట్లాడుతూ విద్యావిధానాలు, విద్యార్థులలో సామాజిక బాధ్యత నేర్పించే అంశాల పట్ల కేంద్రీయ విద్యాలయం ఆదర్శవంతంగా పనిచేస్తుందన్నారు. స్వచ్ఛత పక్షోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మాత్రమే కాకుండా స్థానిక ప్రజల్లోనూ పరిశుభ్రతపై అవగాహన కల్పించగలిగారు. ప్రధానంగా, ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులు పరిశుభ్రతను జీవన విధానంగా ఆచరించేలా ప్రేరణ కలిగించారు. "నేను స్వచ్ఛంగా ఉంటాను, నా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాను" అని ప్రమాణం చేశారు. విద్యార్థులే స్వయంగా తరగతి గదులు, భవనం, తోటలను శుభ్రం చేశారు. డిజిటల్ పరిశుభ్రత కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌లలోని అవసరం లేని ఫైళ్లు, డేటాను తొలగించారు. పాఠశాలలోని నీటి ట్యాంకులు, కాల్వలు శుభ్రం చేశారు. పిల్లలు, తల్లిదండ్రులకు పరిశుభ్రత ప్రాముఖ్యత వివరించారు. చేతులు కడుక్కోవడం అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పరిశుభ్రత ర్యాలీ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ పట్టణంలో పరిశుభ్రత ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల క్రమశిక్షణ, అంకితభావం స్థానిక ప్రజలను ఆకట్టుకుంది. ప్రధానాచార్యులు జగదీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ – "ఈ స్వచ్ఛతా పఖ్వాడా పాఠశాల కార్యక్రమమే కాకుండా సామాజిక అవగాహన పండుగగా మారింది. మా విద్యార్థులు, తల్లిదండ్రులు కలసికట్టుగా స్వచ్ఛతా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నందుకు గర్వంగా ఉంది. ఆయన మాటలు విద్యార్థులు, తల్లిదండ్రుల మనసుల్లో గాఢమైన ముద్ర వేసాయి. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# గంజాయి కలిగిన వ్యక్తులు అరెస్టు

– ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్





**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, మత్తు బిల్లలు కలిగిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ తెలిపారు. బుధవారం పోలీసులు తెలిపిన కథనం ప్రకారం పాత గుంటూరు కు చెందిన షేక్ ఆబూ బకార్ సిద్దిక్, లాలాపేట కు చెందిన పోకూరి దేవరాజు . షేక్ హుస్సేన్, షేక్ ఇర్ఫాన్ లు కలసి పాత గుంటూరు పొన్నూరు రోడ్ లోని ఆంధ్ర ముస్లిం కాలేజీ సమీపంలో రేకుల షెడ్డు వద్ద కొందరు వ్యక్తులు గంజాయి తాగుతూ, మత్తు ఇచ్చే బిల్లలను కలిగి, ఇంజక్షన్ చేసుకుంటూ ఉన్నారని రాబడిన సమాచారం మేరకు పాత గుంటూరు ఎస్ ఐ షేక్ అబ్దుల్ రహమాన్ తన సిబ్బందితో కలిసి ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 1200 గ్రాముల గంజాయి, 970 టాబ్లెట్స్, ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. 10 రోజుల క్రితం గోవా వెళ్లి 60 తెపెంటాడోల్ 100 ఎం జి మత్తు టాబ్లెట్స్ సీట్స్ ను గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొని ట్రైన్లో వస్తూ వస్తూ ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద 1200 గ్రాముల గంజాయిని కొని గుంటూరు తెచ్చినట్లు తెలిపారు. ఈ కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసి ప్రతిభ కనబరిచిన పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సీఐ కే. వెంకట ప్రసాద్, ఎస్ ఐ కే. అబ్దుల్ రెహమాన్, హెడ్ కానిస్టేబుల్ ఎండి. నూరుద్దీన్, కానిస్టేబుల్స్ కే. సాంబశివ రావు కే. గోపాలకృష్ణ, కే. దుర్గలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

# జీఎస్టీ తగ్గింపుతో... రైతులకు మేలు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ల మండల పరిధిలోని నార్నెపాడు గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి, ఎస్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త జీఎస్టీ తో వివిధ రకాల యంత్ర పరికరాలపై తగ్గినదాని గురించి వివరించారు. రైతులు ముఖ్యంగా వినియోగించే యంత్ర పరికరాలైన మినీ ట్రాక్టర్లు, రోటోవేటరు, పవర్ టిల్లర్ల పై జిఎస్టి 12 శాతం నుండి 5 శాతం కు, మినీ ట్రాక్టర్ల టైర్లు మరియు విడిభాగాలు 18 శాతం నుండి 5 శాతం కు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం మరియు స్ప్రింక్లర్లు 12 శాతం నుండి 5 శాతం కు, టార్పాలిన్ ,శిల్పాలిన్ పట్టలపై 12 శాతం నుండి 5% కు తైవాన్ స్ప్రేయర్స్ మరియు రక్షిత గృహాలు నిర్మించుటకు ఉపయోగించే పరికరాలపై 18 శాతం నుండి 5 శాతం కు, బయో పురుగు మందులు మరియు సూక్ష్మ పోషకాలపై, మరియు వివిధ పంటల వారీగా సూక్ష్మ సేద్యంతో సాగు చేయు రైతులకు పరికరాలపై 12 శాతం నుండి 5 శాతం కు తగ్గించడం జరిగిందన్నారు. రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగించుకోవలసినదిగా కోరినారు. సొసైటీ ప్రెసిడెంట్ జెట్టి నాగమల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కూరపాటి ప్రభాకర్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ శేషు బాబు, పంచాయతీ సెక్రటరీ, మౌనిక గారు, వి ఎ ఎ జి ఫిలిప్, మరియు రైతులు పాల్గొన్నారు.

# మహిషాసురమర్దినిగా భ్రమరాంబ వాసవి అమ్మవారు

**మాచవరం, మేజర్ న్యూస్ :**



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవరోజు బుధవారం మాచవరం ఆర్య వైశ్య కళ్యాణమండపంలో వాసవి అమ్మ వారు చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయంలోని భ్రమరాంబ అమ్మవారు మహిషాసుర మర్దినిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా కళ్యాణమండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు దంపతులు పీటల మీద కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులకు ఉచిత ప్రసాదం అందజేశారు అలాగే శివాలయంలోని భ్రమరాంబ అమ్మవారిని ఆలయ పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించి దేవస్థాన ధర్మకర్తలు వంకాయల కాశీ విశ్వనాథం రమేష్ దాతల సహాయంతో ఉచిత ప్రసాదాలు అందజేశారు అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆలయ పూజారి దిట్టకవి కృష్ణమాచార్యులు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు భక్తులు పీఠల మీద కూర్చొని అమ్మవారికి పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ గౌరవ అధ్యక్షులు పొట్టి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు చిన్నారులు పెద్దలు పాల్గొన్నారు.

# తుమ్మలపాలెంలో విజయదశమి వేడుకలు

**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :**



మండలంలోని తుమ్మలపాలెం గ్రామంలో విజయదశమి వేడు కలు ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి నవరాత్రులను పురస్కరించుకొని గ్రామంలో మహిళలు బతుకమ్మను కొలువుదీర్చి నిమజ్జనానికి భారీగా తరలి వెళ్లారు. ప్రతి సంవత్సరం అమ్మవారి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అందులో భాగంగా బతుకమ్మ ప్రత్యేక ఆక ర్షణగా నిలుస్తుందని వేడుకల్లో పాల్గొన్న మహిళలు తెలిపారు.

# విజయదశమి శుభాకాంక్షలు

**గుంటూరు మేజర్ న్యూస్:** విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలను నింపాలని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు ఆకాంక్షించారు. గురువారం విజయదశమి సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ నగర ప్రజలు జిఎంసి అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు చేపట్టిన ప్రతి పనిలోనూ విజయాలు సాధించి, సుఖసంతోషాలతో ముందుకు సాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం" అని వారు తెలిపారు.



# గాంధీ జయంతి న మాంసపు విక్రయాలు బంద్ : కమిషనర్ శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 (గాంధీ జయంతి) సందర్భంగా గుంటూరు నగరంలో నాన్ వెజ్ (మాంసం, చేపలు, చికెన్ మొదలైనవి) అమ్మకాలు పూర్తిగా నిషేధమని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ప్రకటించారు. నిబంధనలను ఉల్లంఘించి నాన్ వెజ్ విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. గుంటూరు నగర పరిధిలోని అన్ని నాన్ వెజ్ విక్రేతలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలి. నిషేధం అమలుని ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.



# చెరువుల కుంటలు నింపాలి : కలెక్టర్ కృతిక శుక్ల



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లాలో చెరువులు నింపడం, భూగర్భ జలాలు పెంపొందించడం అంశాలపై ఇరిగేషన్, భూగర్భ జలశాఖ, డ్వామా అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లానిర్వహించారు. కలెక్టర్ మాట్లుడుతూ జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట కుంటల తవ్వకం, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నీటికుంటల నిర్మాణం, చెరువుల పూడిక తీత, చెరువుల అభివృద్ధి, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నింపటం, వంటి సమగ్ర నీటి యాజమాన్య పద్దతులను పాటించటం ద్వారా నీటి సంరక్షణ ఏర్పడుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంతో ఇంకుడు గుంతలు, పంట కుంటలు నిర్మాణం చేపట్టాలన్నారు. ఇరిగేషన్ మరియు పంచాయతీ రాజ్ శాఖలతో సమన్వయం చేసుకొని భూగర్భ జలాల శాఖ పని చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, డ్వామా పిడి లింగమూర్తి, మైనర్ ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి.... ఆపద్బాంధవి

**– నియోజకవర్గంలో 437 మంది లబ్ధిదారులకురూ. 4.50 కోట్ల పంపిణీ**
**– ఎన్టీఆర్ భరోసా పథకం వర్తించని వారికి ఆర్థిక భరోసా కల్పించిన శాసనసభ్యులు కన్నా**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఆపద సమయంలో అత్యవసర అప్పుల కారణంగా నిస్సహాయ పరిస్థితుల్లో పడ్డవారికి, అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది. సీఎం సహాయ నిధి అంటేనే మానవత్వంతో, ఉదారంగా అందించే సాయం, తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల వైద్య చికిత్సకు చేయూత లభిస్తోంది. ఎన్టీఆర్ వైద్య భరోసా పథకంలో వర్తించని వ్యాధులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రు. 4.5 కోట్ల నిధులను చెక్కులు రూపంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఈ 15 నెలలో అందించారు.

**15 నెలలో రూ. 4.50 కోట్ల నిధులు :**
నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఇప్పటివరకు రూ.4,45,04,358 లను మాజీ మంత్రి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని 437 మంది లబ్ధిదారులకు నిధులను చెక్కులు రూపంలో ఆయన పంపిణీ చేశారు. రూరల్ మండలం– రూ.1,06,81,046లు, ముప్పాళ్ళ మండలానికి రూ.75,65,741 లు, రాజుపాలెం మండలానికి – రూ.80,10,784లు, నెకరికల్లుకు రూ.97,90,959లు, పట్టణంలో.







84,55,828 రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**గత ప్రభుత్వములో నిర్వీర్యంగా...**
మెరుగైన వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులో సీఎం సహాయ నిధి ద్వారా 50% వరకు ప్రభుత్వం అందిస్తోంది. గతంలో ఏ ప్రభుత్వాలు ఇంత పెద్ద మొత్తంలో సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించలేదు, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాత్రమే నిరుపేదలకు అండగా నిలిచి ఆదుకుంటుంది. మరీ ముఖ్యంగా గడిచిన వైకాపా ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు, కొన్నిసార్లు ఇచ్చిన చెక్కులు కూడా చెల్లని దుస్థితి నెలకొన్న ఉదంతాలున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వాలు ఉన్నప్పుడు మాత్రం గతంలో అయినా, ఇప్పుడైనా సీఎం చంద్రబాబు చేతికి ఎముకే లేదన్న చందంగా కష్టంలో ఉన్నవారికి ఆపద్బాంధవుల ముఖ్యమంత్రి సహాయ ఇది ఆదుకుంటుంది. ముఖ్యమంత్రి సహాయధి నుండి నిధులను సమీకరించి పేద వర్గాలకు అండగా ఉండటంలో సీనియర్ నాయకులు,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విశేషంగా కృషి చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నేరెళ్ల మురళి నియామకం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఆర్యవైశ్య సంఘాల కోసం అవిరామ కృషి చేస్తూ పారిశ్రామిక రంగంలో తన ప్రతిభను చాటిన మంగళగిరి యువ పారిశ్రామికవేత్త నేరెళ్ల మురళిను ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంగళవారం నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నేరెళ్ల మురళి మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఒక కుటుంబంలా రాష్ట్రంలోని ప్రతి ఆర్య వైశ్య కుటుంబానికి, యువతకు, వృద్ధులకు, వ్యాపార వర్గాలకు, విద్యార్థులకు సేవ చేసేందుకు ప్రాధాన్యతను ఇస్తానన్నారు. సంఘం అభివృద్ధికి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి కార్యక్రమంలో స్వచ్ఛందత, నిజాయితీ, కృషి ప్రతిబింబిస్తాయని నమ్మకంతో పని చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘాలకోసం వివిధ శిక్షణా, ఉపన్యాస, సామూహిక కార్యక్రమాలను ప్రతినిధుల సమక్షంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. తన నియామకం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు భగవన్నారాయణకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేరెళ్ల మురళికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# టీడీపీ అనుబంధ విభాగాల కార్యవర్గం నియామకం

**తెనాలి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల నియామక కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శాసన మండలి సభ్యులు తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు నియామకాలు చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ కుద్దూస్ తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడిగా కోగంటి రోహిత్, తెలుగు మహిళ అధ్యక్షాలిగా నిమ్మకాయల రమ్య, అంగన్వాడి విభాగ అధ్యక్షులుగా కొండా రమాదేవి, తెలుగు రైతు అధ్యక్షులుగా ఈదర పూర్ణచంద్ ,అధ్యక్షులుగా బండి కళ్ళ ప్రసాద్, ఎస్టి సెల్ అధ్యక్షులుగా రమావత్ రాజా నాయక్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రవీంద్రబాబు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షునిగా పుట్టి అన్వేష్ , బీసీసెల్ అధ్యక్షులుగా గిరి గణేష్ ,వాణిజ్య విభాగం అధ్యక్షులుగా కొప్పరావురి హరి కిషోర్, ప్రతిభావంతుల విభాగం అధ్యక్షులుగా కనపాల రమేష్ ,లీగల్ సెల్ అధ్యక్షులుగా ఇందుపల్లి రాజారాం, మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహిద్దిన్, టిఎన్టియుసి అధ్యక్షునిగా తాడిపోయిన ప్రసాద్ వీరితోపాటు ప్రధాన కార్యదర్శి నియమించినట్లు కుద్దూస్ తెలిపారు. సందర్భంగా కుద్దూస్ మాట్లాడుతూ నూతన కమిటీలో నియమింపబడిన వారు ప్రభుత్వ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్.టి.ఆర్ భరోసా పించన్లు పంపిణీ చేసిన కలెక్టర్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. పించన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళగిరి పట్టణంలో టిడ్కో కాలనీలో బుధవారం జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వివిధ విభాగాల పింఛను దారులకు పంపిణీ చేశారు. వారితో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను అందిస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛనుదారులకు రూ.111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మెప్మా, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామ వార్డు సచివాలయ అధికారులు, సిబ్బంది ఇందులో నిమగ్నం అయ్యారని తెలిపారు. మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,18,174., వితంతువులు 70,112., చేనేతకారులు 3,862., గీతకార్మికులు 443., మత్స్యకారులు 570., ఒంటరి మహిళలు 11,330., చర్మకారులు 876., హిజ్రాలు 67., హెచ్.ఐ.వి బాధితులు 2,614., కళాకారులు 77., డప్పు కళాకారులు 854., దివ్యాంగులు 24,835., వైద్య సంబంధిత పింఛనుదారులు 1667., సైనిక సంక్షేమం 28., అభయహస్తం 3,994, అమరావతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం నుండి పంపిణీ జరుగుతుందని, బుధవారం తీసుకోలేని వారికి శుక్రవారం పంపిణీ జరుగుతుందని ఆమె చెప్పారు. ముఖాముఖిలో భాగంగా స్థానికంగా మౌలికసదుపాయాలు కొరత ఉందని, మురుగు నీరు రహదారులపై నిలువ ఉంటుందని, కుక్కలు బెడద ఉందని స్థానికులు తెలియజేయగా సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ పై ప్రజల్లో అవగాహన, అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రభావం వలన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున మరగ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష, టిడిపి నాయకులు టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, స్థానిక అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డ లో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్"



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల వ్యవసాయ పనిముట్లపై జిఎస్టి రేటును 12% నుండి 5% కి తగ్గించడం ద్వారా రైతులకు గణనీయమైన లాభం చేకూరింది. దీని వల్ల ఒక ట్రాక్టర్‌పై సుమారు 85,000, రోటావేటర్‌పై 21,000, విత్తనాలపై 9,000, దున్నే పరికరాలపై 10,000 వరకు రైతులకు ఆదా అవుతుంది. ఈ సూపర్ సేవింగ్స్ పై గుంటూరు రూరల్ మండలం లోని అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జొన్నలగడ్డ గ్రామంలో అవగాహన కల్పించేందుకు ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్, ఏపీ CNF డిపిఎం, గుంటూరు రాజకుమారీ పాల్గొని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, సర్పంచ్ మబ్బు శిరీష, ఉప సర్పంచ్ నామా శ్రీనివాస్, రైతు సోదరులు, ప్రజాప్రతినిధులు ఈ అవగాహన శిబిరంలో పాల్గొని లాభాలు తెలుసుకున్నారు.

# జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారులు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలంలోని దేచవరం గ్రామములో మండల వ్యవసాయ అధికారి కే. దేవ దాస్, ఇన్చార్జ్ ఎంపీడీవో కే సురేష్ మరియు జిఎస్టి ఆఫీసర్ ఆనంద్ రైతులకు జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ క్యాంపైను నిర్వహించడం జరిగినది. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరముల పైన 12 % ఉన్న జీఎస్టీను 5% శాతం మనకు తగ్గించడం జరిగినదని రైతులకు వివరించినారు. మరియు నిత్యవసర వస్తువులు, కిరాణా సామాగ్రి దుస్తులు మరియు పాదరక్షకలు,మందులు, స్టేషనరీ మొదలగు అన్ని వస్తువుల పైన జిఎస్టి ని కేంద్ర ప్రభుత్వం తగ్గించడం జరిగినదని గ్రామంలోని రైతులకు తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పి. పవన్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమం

**దుర్గి మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని అడిగోప్పల గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమం మరియు ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై రైతులకు వివరణాత్మకంగా మార్పులు వివరించారు. కార్యక్రమం ప్రారంభమవడంతోనే గ్రామంలోని రైతులకు కొత్త జీఎస్టీ 2.0 సంస్కరణలో భాగంగా వ్యవసాయ యాంత్ర పరికరాలపై ప్రభుత్వం అందిస్తున్న పన్ను తగ్గింపులు , వాటి వలన లభించే లాభాలను వివరించారు.

ఆయన మాట్లాడుతూ, ఇంతకాలం ట్రాక్టర్ కొనుగోలుపై 12 శాతం జీఎస్టీ వసూలు చేస్తుండగా, ఇప్పుడు దానిని 5 శాతంకు తగ్గించడం జరిగింది. దీని వలన రైతు సోదరులు కొత్త ట్రాక్టర్ కొను గోలు చేసే సమయంలో సుమారు 35 నుంచి 40 వేల రూపాయల వం–కు ఆదా చేసు కోగలరు అని తెలిపారు. అదేవిధంగా, బిందు సేద్యం పరికరాలు, బయోపెస్టిసైడ్స్ మరి యు అనేక వ్యవసాయ యంత్రాలకు కూడా గతంలో అమల్లో ఉన్న 12 శాతం జిఎస్టి ను తగ్గించి 5 శాతం గా మార్చినట్లు తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతికతను ఎక్కువగా వినియోగించుకోవడానికిగాను ప్రభుత్వం ప్రత్యేకంగా డ్రోన్ కొనుగోలుపై కూడా పన్ను రాయితీని కల్పించిందని వివరించారు.

డ్రోన్లపై ఇప్పటివరకు 18 శాతం జీఎస్టీ ఉండగా, ఇప్పుడు అది 5 శాతం మాత్రమే ఉండడం రైతులకు గొప్ప ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు కరపత్రాలు పంపిణీ చేసి, ప్రభుత్వ నిర్ణయాల వలన రైతులపై పడే భారం తగ్గిపోతుందని తెలియజేశారు. అనంతరం గ్రామంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తూ రైతులలో కొత్త జీఎస్టీ విధానం పట్ల చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.కే. అబ్దుల్లా, గ్రామ ఉద్యాన సహాయకురాలు డి. లక్ష్మి పాల్గొని రైతులతో మమేకమయ్యారు. రైతు సోదరులు కూడా ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై వ్యవసాయ యంత్ర పరికరాలపై తగ్గింపు జీఎస్టీ వల్ల కలిగే లాభాలపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతు ప్రయోజనాల దిశగా చేపడుతున్న ఈ చర్యలను రైతులు హర్షించగా, గ్రామం నందు చైతన్య వాతావరణం నెలకొంది.



# నరసరావుపేటలో శానిటేషన్ డ్రైవ్

**నరసరావు పేట మేజర్ న్యూస్ :**

నరసరావు పేట పట్టణంలోని 30వ వార్డు ఏనుగుల బజార్‌లో బుధవారం నిర్వహించిన శానిటేషన్ డ్రైవ్‌లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన శానిటేషన్ కార్మికులతో కలిసి పనిచేస్తూ, సైడ్ కాలవలు మరియు డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించి, వాటిని శుభ్రపరిచే పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఈ శానిటేషన్ డ్రైవ్‌లో ఉమ్మడి కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు. ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థలో అడ్డంకులను తొలగించడం, చెత్తను శుభ్రం చేయడం వంటి పనులను వారు సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం అందించడంతో పాటు, ఆరోగ్య సమస్యలను నివారించే దిశగా కీలక చర్యలు చేపట్టారు.

ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి



మేము కట్టుబడి ఉన్నాము. శానిటేషన్ కార్మికుల సహకారంతో ఈ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించాము అని అన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, ఎమ్మెల్యే చొరవ మరియు శానిటేషన్ పనుల్లో స్వయంగా పాల్గొనడాన్ని ప్రశంసించారు. ఈ శానిటేషన్ డ్రైవ్ పట్టణంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాలని, ఇలాంటి కార్యక్రమాలు రెగ్యులర్‌గా నిర్వహించాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నరసరావు పేట పట్టణంలో పరిశుభ్రత మరియు ప్రజారోగ్యం విషయంలో కొత్త ఒరవడి సృష్టించే దిశగా అడుగులు పడ్డాయి.

# ఘనంగా కొమెరా వీరాస్వామి 10వ వర్ధంతి

**మాచర్ల మేజర్ న్యూస్ :** కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత కొమెర వీరాస్వామి 10వ వర్ధంతిని సిపిఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ముందుగా వీరాస్వామి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ కొమెర వీరాస్వామి నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడన్నారు. ఆయన జీవితం కమ్యూనిస్టు ఆశయం సిద్ధాంతాలతోనే జీవించారన్నారు. సిపిఐ బలోపేతానికి కృషి చేస్తూ, పేదల కోసం ఎన్నో ఉద్యమాలను చేసిన వ్యక్తి అన్నారు. కెసిపి కర్మాగారంలో ఆయన యూనియన్ సెక్రటరీగా కొంతకాలం పని చేశారన్నారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించటమే గాక, సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శిగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ఎంతో మంది కార్మికులలో ఉద్యమ స్ఫూర్తిని నింపారన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పనిచేస్తూ మాచర్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఎంతోమందికి



ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనదే అన్నారు. పట్టణంలోని చెన్నకేశవ కాలనీలో ఎంతోమంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలను ఇప్పించినట్లు వారు పేర్కొన్నారు. మాచర్ల నుండి గుంటూరు కు రైలు మార్గం ఏర్పాటు చేయాలని ఆనాడు చేసిన ఉద్యమం మరువలేనిదన్నారు. పట్టణంలో సిపిఐ కార్యాలయాన్ని ఏర్పాటు ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలు ఉద్యమ స్ఫూర్తి పలువురికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి, మేజర్ న్యూస్ :** వరద ఉధృతి వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. కొల్లిపర మండలంలో వరద ముంపు కు గురయ్యే ప్రాంతాలలో బుధవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హనీ క్రిస్టినా, పలువురు నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. పంట పొలాలపై వరద ప్రభావాన్ని స్థానికులు, రైతులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వరద ప్రవాహాన్ని అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం ముందస్తు చర్యలను చేపట్టిందని తెలిపారు. ప్రభావితం అయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వరద వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. వరద ముంపు వల్ల అరటి పెసర, కంద, పసుపు ,నిమ్మ ,వంటి పంటలు దెబ్బ తినే అవకాశం ఉందని వరద ఉధృతి తగ్గిన తర్వాత ఉద్యాన శాఖ అధికారులు సంబంధిత అధికారులు కలిసి పంట నష్టాన్ని అంచనా వేస్తారని అన్నారు. వరద వస్తునందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో



రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగ సాంబి రెడ్డి, గుది బండి చిన్న వెంకటరెడ్డి,పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# అఖిలాండేశ్వరి అమ్మవారికి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పూజలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి స్టేషన్ రోడ్డులోని శ్రీ అఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 10వ రోజైన బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ కాలారి సుబ్బారావు, వసంత దంపతులు చైర్మన్ రాంప్రసాద్ ను అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి, అమ్మవారి ఫోటో ను బహుకరించారు. అనంతరం చైర్మన్ రాంప్రసాద్ మాట్లాడారు. శ్రీ మహిషాసుర మర్దని అలంకారం రోజున అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమెరికా నుండి వచ్చి గుడి నిర్మాణం చేసి 18 సంవత్సరాల నుంచి సుబ్బారావు దంపతులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు బాగా చేయడం అభినందనీయమన్నారు. దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం నుండి తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు అట్లూరి జయ పుష్ప కుమార్, మహిమ రాణి దంపతులు, అట్లూరి వెంకట్రామ్, డాక్టర్ గిరిజ, కదం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే పేద వర్గాల అభివృద్ధి

**– కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్**

**రెంటచింతల మేజర్ న్యూస్:** విద్య ద్వారానే దళితులు, పేద వర్గాలు అభివృద్ధి చెందుతారని దళితుల యొక్క ఆత్మ గౌరవాన్ని విద్య ద్వారా వస్తుందని కార్డ్స్ సంస్థ పనిచేస్తుందని డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. మంగళవారం రెంటచింతలలో ఏర్పాటుచేసిన బాలబాట రీజనల్ సమావేశానికి ఆయన వచ్చి మాట్లాడారు. బాపట్ల జిల్లా నుంచి బాలబాట డిడి ఎం సువర్ణ రాజ్ మాట్లాడుతూ విద్య మనిషి యొక్క గౌరవాన్ని పెంచుతుందని విద్యా ద్వారానే పేద వర్గాలు అభివృద్ధి చెందుతారని ప్రభుత్వము గురుకుల పాఠశాలను స్థాపించి పేద వర్గాల కోసం పేద వర్గాల విద్యాభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలు స్థాపించారని పేద వర్గాలు వాటిని సద్వినియోగపరచుకొని అభివృద్ధి చెందాలని బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లు పిల్లల్ని ఎడ్యుకేట్ చేసి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి రెంటచింతల ఎసిఓ వేల్పుల రవి అధ్యక్షత వహించారు. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ విద్య అనేది పేదలు ఆదివాసులు సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్య అవసరమని నేను కూడా 20 సంవత్సరాల క్రితం బాలబాటలో డివో గా పనిచేసానన్నారు. ఈరోజు మంచి స్థితిలో ఉండడానికి కారణం కార్డ్స్ సంస్థ చేస్తున్నటువంటి విద్యా సేవా కార్యక్రమాలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డోరట్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలబాట సామాజిక చైతన్య గీతాలు, డ్రిల్లు, ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలు చేయించారు.




# విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా అక్కల సత్యనారాయణ

**తెనాలి, మేజర్ న్యూస్ :**

విద్యుత్ శాఖ తెనాలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా అక్కల సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఈ ఈ చిరంజీవి ఎస్సీ గా పదోన్నతి లభించడంతో విజయవాడ బదిలీ అయ్యారు. నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ ను డివిజన్ పరిధిలోని డిఈలు, ఏఈలు కలిసి అభినందనలు తెలిపారు.



# పింఛన్ సచివాలయంలోనే ఇస్తాం, గ్రామంలో తిరిగి ఇవ్వం అంటూ దండోరా

**– మేము గ్రామంలోకి రాము అంటూ హుకుం జారీ చేసిన గ్రామ సచివాలయ ఉద్యోగులు**

**– పింఛన్ కోసం ఇబ్బంది పడ్డ వృద్ధులు**



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని అనుపాలెం గ్రామంలో సచివాలయంలో ఉదయం 10 నుండి పింఛన్ పంపిణీ జరుగుతుందని దండోరా వేయడంతో, సుమారు 200 పింఛన్ దారులు ఒక్కసారిగా సచివాలయం వద్దకు రావడంతో, ఒక్కసారిగా వృద్ధులు ఇబ్బందులకు గురయ్యారు, అక్కడికి వచ్చిన గ్రామస్తులు సచివాలయ అధికారులకు ఏమైనా సమస్యలు ఉంటే మీ నిరసన రోడ్లపై నల్ల బ్యాడ్జీలు ధరించి తెలియజేయాలి గాని, ముసలోళ్ళని ఇబ్బంది పెట్టడం ఏంటని అసహనం వ్యక్తం చేశారు, కొంత మంది వృద్ధులు నాయనా మేము నించోలేము, ఓపిక లేదు నాయనా అన్నా గాని, లేదు లేదు ఖచ్చితంగా సచివాలయంలోనే పింఛన్ తీసుకోవాలని, మా యూనియన్ ఒప్పుకోదు అంటూ వృద్ధులను ఇబ్బంది పెట్టిన సచివాలయ అధికారులు, ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో వెంటనే అనుపాలెం గ్రామానికి అధికారులను పంపించి ఎంక్వైరీ చేయించారు, ఈ విషయంపై కలెక్టర్ అధికారులపై చర్యలు తీసుకుంటారా లేదా అనే దానిపై గ్రామస్తుల్లో చర్చ మొదలైంది.

# జగన్మాత ఆశీస్సులతో అమరావతి, పోలవరం పూర్తి కావాలి : చీఫ్ విప్ జీవీ

**– ఈ దసరాతో ప్రతిఇంటా సంతోషం, విజయాలు అందించాలి**

**– వినుకొండ, ప్రజలకు చీఫ్ విప్ జీవీ విజయదశమి శుభాకాంక్షలు**

**వినుకొండ మేజర్ న్యూస్ :**



జగన్మాత ఆశీస్సులతో రాజధాని అమరావతి, పోలవరం, పోలవరం - బనకచర్ల ప్రాజెక్టులు పూర్తి కావాలని, ఈ పండగ ప్రతి ఇంటా సంతోషం, విజయాలు అందించాలంటూ అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలతో పాటు వినుకొండ నియోజకవర్గ ప్రజలకు ఆదివారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

మాతృ స్వరూపిణి, శక్తి స్వరూపిణి, సకల కోర్కెలను తీర్చే చల్లని తల్లి దుర్గాదేవి కరుణతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. విజయానికి సంకేతంగా భావించే దసరా పండుగ ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ పండుగ మనందరికీ కేవలం సంప్రదాయమే కాదు, చెడుపై మంచి గెలుపుకు ప్రతీక అని.. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి నెలకొని, ప్రజలకు సుఖసంతోషాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నా అన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అవగాహన కార్యక్రమం

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణ శాస్త్రి**





**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలంలోని జానపాడు, వీరాపురం గ్రామాలు మరియు పిడుగురాళ్ల అర్బన్ నందు వ్యవసాయ శాఖ మరియు కమర్షియల్ టాక్స్ శాఖల సమన్వయంతో టాక్స్ తగ్గింపు వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల, ఏడిఏ బి శ్రీకృష్ణదేవరాయలు, మండల వ్యవసాయ అధికారి ఎం.సంధ్యారాణి మరియు పిడుగురాళ్ల జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణ శాస్త్రి, జిఎస్టి నోడల్ ఆఫీసర్ పీటర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పథకంలో భాగంగా వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో ఉపయోగించే యంత్ర పరికరాలు అయినటువంటి ట్రాక్టర్, గొర్రు, రోటావేటరు మరియు ఇతర పరికరాలు, అంతర కృషి చేసుకొనేవి, సస్యరక్షణ, టార్పాలిన్ పట్టలు, బిందు సేద్యం, తుంపర సేద్యం, సూక్ష్మ పోషకాలు, వేప నూనె, జీవన ఎరువులు మరియు ఇతర పరికరాలపై జిఎస్టి 12 నుంచి 5 శాతం వరకు తగ్గించారని దీనివలన రైతులకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేయడానికి ధరలు అందుబాటులో ఉంటాయని రైతులందరికీ సవివరంగా తెలియజేశారు. మరియు పిడుగురాళ్ల మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అనుబంధ విభాగాల కార్యవర్గం నియామకం

**తెనాలి, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల నియామక కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శాసనమండలి సభ్యులు తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు నియామకాలు చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ కుద్దూస్ తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడిగా కోగంటి రోహిత్, తెలుగు మహిళ అధ్యక్షులిగా నిమ్మకాయల రమ్య, అంగన్వాడి విభాగ అధ్యక్షులుగా కొండా రమాదేవి, తెలుగు రైతు అధ్యక్షులుగా ఈదర పూర్ణచంద్ ,అధ్యక్షులుగా బండి కళ్ళ ప్రసాద్, ఎస్టి సెల్ అధ్యక్షులుగా రమావత్ రాజా నాయక్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రవీంద్రబాబు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షునిగా పుట్టి అన్వేష్ , బీసీ సెల్ అధ్యక్షులుగా గిరి గణేష్ ,వాణిజ్య విభాగం అధ్యక్షులుగా కొప్పరావురి హరి కిషోర్, ప్రతిభావంతుల విభాగం అధ్యక్షులుగా కనపాల రమేష్ ,లీగల్ సెల్ అధ్యక్షులుగా ఇందుపల్లి రాజారాం, మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహిద్దిన్, టిఎన్టియుసి అధ్యక్షునిగా తాడిపోయిన ప్రసాద్ వీరితోపాటు ప్రధాన కార్యదర్శి నియమించినట్లు కుదద్దూస్ తెలిపారు. సందర్భంగా కుద్దూస్ మాట్లాడుతూ నూతన కమిటీలో నియమింపబడిన వారు ప్రభుత్వ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా

# నకరికల్లు సొసైటీ అధ్యక్షుడు ప్రమాణ స్వీకార మహోత్సవం

**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు సొసైటీ అధ్యక్షుడు ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు సత్తనపల్లి శాసనసభ్యులు కన్నాలక్ష్మి నారాయణ మరియు జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు. నకరికల్లు మండలం నకరికల్లు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు నకరికల్లు పిఎసిఎస్ చైర్మన్ తిరుమలశెట్టి వెంకట్రావు గ మరియు మెంబెర్ లుగా చేపూరి వెంకటేశ్వర్లు మరియు కరాలపాటి వలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ మరియు జీడీసీసీ చైర్మన్ శ్రీ మక్కెన మల్లికార్జున రావు ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ "గ్రామీణ అభివృద్ధిలో కోపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకం అన్నారు కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి" అని తెలిపారుబి సొసైటీలో బకాయిలు త్వరగా చెల్లించేలా చూసి అభివృద్ధి పథంలో నడిపించమని తెలియజేశారు.



రైతన్నలకు మేలు చేకూర్చేది కూటమి ప్రభుత్వం మాత్రమే అని చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం 5000 కేంద్ర ప్రభుత్వం 2000 కలుపుకొని 7000 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది అని గత ప్రభుత్వం 12,500 ఇస్తామని చెప్పి కేవలం 7500 మాత్రమే ఇచ్చింది. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున వేసాము. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒకరికె పరిమితం చేశారు. అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాము. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ. 20 వేలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కోరైతుకు తొలివిడతలో రూ. 7 వేలు జమకూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నాడు అని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా కాంటీన్లు పునరుద్ధరణ యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ముగింపు

**– గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం డాన్ బాస్కో తెలుగు మీడియం హై స్కూల్ స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సభకు టిడిపి గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డాన్ బాస్కో స్కూల్ పూర్వ విద్యార్థి వేమూరు మైనర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, మంగళగిరి గ్రామీణ సీఐ వై. శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, అమరావతి జేఏసీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, టిడిపి మండల కార్యదర్శి వల్లభనేని భార్గవ్, వల్లభనేని వాణి, పూర్వ విద్యార్థులు తదితరులు హాజరై ఈ వేడుకకు విశిష్టతను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జవ్వాది కిరణ్ చంద్, ఆకుల ఉమామహేశ్వరరావు లు మాట్లాడుతూ డాన్ బాస్కో విద్యాసంస్థ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభను చాటుకుంటూ రాష్ట్రస్థాయి వేదికలపై రాణించడం గర్వకారణమని అన్నారు...రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను ప్రోత్సహించడమే కాకుండా నియోజకవర్గస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ చదువుతోపాటు క్రీడా పోటీలు కూడా ప్రోత్సహిస్తున్నారని వారు అన్నారు విద్యార్థుల,మానసిక – శారీరకాభివృద్ధికి క్రీడల ప్రాధాన్యం ఎంతో ఉందని, ఇలాంటి పోటీలు మరిన్ని ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేస్తాయని పేర్కొన్నారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్‌ను అందజేస్తూ వారు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. పరాజయాన్ని విజయానికి తొలి మెట్టుగా భావించి మరింత కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ క్రీడలు కేవలం ఆరోగ్యకరమైన శరీరానికి మాత్రమే కాకుండా యువతకు ఉద్యోగ అవకాశాలను కూడా తెచ్చిపెట్టే మార్గమని పేర్కొన్నారు. క్రీడల్లో మంచి ప్రదర్శన చేసుకుంటే రక్షణ శాఖ, పోలీస్ శాఖ, మరియు ఇతర ప్రభుత్వ విభాగాలలో ప్రత్యేక రిక్రూట్‌మెంట్ అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. క్రీడా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా శారీరక శక్తి, మానసిక దృఢత్వం, సమయనిర్వహణ సామర్థ్యం వంటి కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన కొనియాడారు. "క్రీడలు కేవలం ఆటలుగా మాత్రమే కాకుండా, శరీర దారుడు, మానసిక స్థైర్యం, సమూహ అనుబంధాలను అభివృద్ధి చేసే సాధన" అని అన్నారు...విద్యార్థులు పోటీలలో చూపిన ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం, జాగ్రత్త, క్రమపద్ధతిని నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఆయన, "రోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించడం ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యం రెండింటినీ మెరుగుపరచవచ్చు" అని సూచించారు...యువత తమ ప్రతిభను నిరూపించుకొని, క్రీడల ద్వారా దేశానికి గౌరవం తెచ్చే విధంగా ప్రేరేపించారని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ తన పూర్వ విద్యార్థిగా ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకుని, డాన్ బాస్కో స్కూల్ విద్యార్థులకు సాంకేతిక, సాంఘిక మరియు మానసిక మైలురాళ్లలో ఎదగడానికి అనువైన వాతావరణాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా క్రీడల ప్రోత్సాహానికి స్కూల్ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించడం, వారి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని కొనియాడారు...కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులను అతిథులు అభినందించారు. స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ క్రీడా ఉత్సవాలు మంగళగిరి నియోజకవర్గంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ కేఎస్,రాణి, వినేసమ్మ, బిరుదు రవి, శ్రీకాంత్, పాస్టర్ శామ్యూల్, స్థానిక నాయకులు, పూర్వా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి మార్చురీ వ్యాన్ వితరణ

**– హార్వెస్ట్ ఇండియా సంస్థ సేవలు అభినందనీయం – ఎమ్మెల్సీ ఆలపాటి**

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికు మృతదేహాలను తరలించేందుకు వినియోగించే మార్చురీ వ్యాన్ ను హార్వెస్ట్ ఇండియా సంస్థ అధినేత, టీడీపీ నాయకులు టీడీపీ నాయకులు కత్తెర సురేష్ కుమార్ తమ సొంత నిధులతో సమకూర్చారు. బుధవారం మార్చురీ వ్యాన్ ను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా చేతుల మీదుగా జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ కు అందజేశారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆలపాటి మాట్లాడుతూ తమకు అయినవాళ్లు వైద్యశాలలో మృతి చెందితే పార్థివ దేహాన్ని తరలించుకునే స్తోమత లేని వారు కూడా ఉన్నారని, అటువంటి వారికి హార్వెస్ట్ ఇండియా సంస్థ వాహనం బహుకరించడం అభినందనీయం అన్నారు. మంచి సేవా కార్యక్రమాలు చేపట్టటం కత్తెర దంపతులకే చెల్లుతుందన్నారు. పార్థివ దేహాన్ని సగౌరవంగా ఎటువంటి ఖర్చులు లేకుండా వారి ఇంటికి చేర్చేందుకు ఏర్పాట్లు చేయడం ఇంతవరకు ఎవరు చేయలేదన్నారు. మార్చురీ వ్యానును వైద్యశాలకు అందించడమే కాకుండా మెయింటినెన్స్ ఛార్జీలు కూడా హార్వెస్ట్ ఇండియా సంస్థ భరిస్తుందని వెల్లడించారు. ఇది పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ పేదలు చనిపోయిన వ్యక్తి పార్థివ దేహాన్ని తీసుకెళ్లటానికి ఎంతో ప్రయాసలు పడుతున్నారని, దీనిని గమనించి మార్చురీ వ్యాన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి ఒక వ్యాన్ ను అందించే ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు.



ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ సౌభాగ్య వాణి మాట్లాడుతూ పార్థివ దేహాన్ని తరలించేందుకు ఎంతో ఉపయోగపడే మార్చురీ వ్యానును వైద్యశాలకు అందించటం సంతోషంగా ఉందన్నారు. అందించడమే కాకుండా పూర్తి మెయింటెనెన్స్ కూడా హార్వెస్ట్ ఇండియా సంస్థ భరించటం సంతోషదాయకం అన్నారు. తొలుత మార్చురీ వ్యాన్ పత్రాలను ఆలపాటి చేతుల మీదగా సూపరిండెంట్ సౌభాగ్యవాణికి కత్తెర దంపతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు మాస్ వ్యవస్థాపకుడు సుద్ధపల్లి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి నలుకుర్తి రమేష్, మహమ్మద్ కుదూష్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, హరికృష్ణ, పినపాటి సురేష్ బాబు ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొవ్వ డేవిడ్, అనే రవీంద్ర, కొండముది బోసు, రావూరి సతీష్, గండి కోటేశ్వరరావు, కోట్ల దిలీప్, ఏలియా, చందు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాంసం విక్రయాలు బంద్



**తెనాలి, మేజర్ న్యూస్ :** గాంధీ జయంతిని పురస్కరించుకుని మాంసం విక్రయాలను గురువారం నిలిపివేయాలని మున్సిపల్ ఇంచార్జ్ అసిస్టెంట్ కమీషనర్ ఏసుబాబు ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మాంసం విక్రయ దుకాణాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాంసం దుకాణదారులకు, రెస్టారెంట్లకు గాంధీ జయంతి సందర్భంగా మాంసం విక్రయించవద్దని ఆదేశించారు. దసరా పండుగ అయినప్పటికీ గాంధీ జయంతి ప్రాముఖ్యత దృష్ట్యా ప్రభుత్వం ఆదేశాల మేరకు మాంసం విక్రయాలకు అనుమతిలేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

# చిరు వ్యాపారులకు తోపుడు బళ్ళు అందజేత

**– మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**




**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి మండలం, నవులూరు గ్రామానికి చెందిన గంజిల పాండు రంగా రెడ్డి, దాకూరి ఈశ్వరమ్మలకు తోపుడు బండ్లు అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన , తోపుడు బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గం భారత దేశంలో నెంబర్ వన్ నియోజవర్గముగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో నారా లోకేష్ పనిచేస్తున్నారని కొనియాడారు,నియోజకవర్గం లో చిరువ్యాపారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ గత ఆరేళ్లుగా ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. సొంత నిధులతో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. తమకాళ్ల మీద తాము నిలబడుతూ ఉపాధి పొందుతున్న బడుగు జీవులకు తోడ్పాటు అందించాలని సొంత నిధులతో వివిధ రకాల విలువైన బండ్లను చేయించి అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ యస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు,రుద్రు నాగరాజు,రుద్రు శ్రీనివాసరావు కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీం కు నూతక్కి మైనార్టీ నాయకులు అభినందనలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్ర మైనారిటీస్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మహమ్మద్ ఇబ్రహీం ను బుధవారం సాయంత్రం పాత బస్టాండ్ సెంటర్ గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయం వద్ద నూతక్కి టీడీపీ మైనార్టీ నాయకులు, గ్రామ ముస్లిం యూత్ ప్రతినిధులు కలసి అభినందించారు. నాయకులు, యూత్ ప్రతినిధులు ఇబ్రహీం ను శాలువాతో సత్కరించి బొకేలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేస్తున్న ఇబ్రహీం కు పార్టీ డైరెక్టర్ పదవి ఇవ్వటం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ మైనార్టీలకు నామినేట్ పదవులలో సముచిత స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నూతక్కి టీడీపీ మైనార్టీ, ముస్లిం యూత్ ప్రతినిధులు ఎస్కే నజీర్, ముజీబ్, పఠాన్ జాన్ వలి, ఎస్కే బాషా, హాసీఫ్, టీడీపీ నాయకులు మోరంపూడి నాగేశ్వరరావు, గోవాడ దుర్గారావు, భైరబోయిన శ్రీనివాసరావు, మల్లెల నాగయ్య, గల్ఫ్ సుభాని, నజీర్ బ్రదర్స్, ఎండీ జావిద్, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు

# పగిడిపల్లి విజయ్ కు జాతీయ పురస్కారం ప్రధానం

**– జాతీయ పురస్కారం ప్రధానం చేసిన శ్రీ శ్రీ కళావేదిక ఎండి కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతిభాయ్**

**– ప్రశంసా పత్రం, మెమొంటో బహుకరణ – విజయ్ కు అభినందనలు తెలిపిన పలువురు పాత్రికేయులు**





**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల మండలం విజయపురిసౌత్ కు చెందిన సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ కు శ్రీశ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతిభాయ్ లు జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందించారు. గత ఆదివారం హైదరాబాద్ బిర్లా మందిర్ భాస్కర్ ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక, ప్రపంచ తెలుగు – సంస్కృతి వేదిక, అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు రైటర్స్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ గత ఎన్నో సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో చేసిన సేవలను గుర్తించి జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ఆయనకు అందించడం జరిగింది. అలాగే ప్రశంసా పత్రాన్ని, మెమొంటోను అందజేసి గజమాలతో ఘనంగా సత్కరించారు. సన్మానించిన వారిలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతి భాయ్, వేదిక జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరీ భూషణ్, వేదిక ప్రతినిధులు, సభ్యులు ఉన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేద ప్రజలకు వరం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**– పెన్షన్ పంపిణీ పాల్గొన్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**









**యడ్లపాడు, మేజర్ న్యూస్ :**

మండలకేంద్రమైన యడ్లపాడు గ్రామంలో బుధవారం ప్రత్యేకంగా నిర్వహించిన జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్వయంగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. ప్రజల ఇంటింటికి వెళ్లి జీఎస్టీ కరపత్రాలను పంపిణీ చేసి, "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" వల్ల కలిగే లాభాలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వస్తువుల ధరల తగ్గింపుతో సాధారణ కుటుంబాలు గణనీయమైన ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. పండగ కాలంలో ఈ సేవింగ్స్ మరింత ఉపయోగపడతాయని అన్నారు. జీఎస్టీ విధానం వల్ల పారదర్శకమైన వ్యాపార లావాదేవీలు జరుగుతాయని, వినియోగ దారుల హక్కులు రక్షితమవుతాయని ఆమె స్పష్టంచేశారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగులకు,వృద్దులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేత : ఆలపాటి రాజేంద్రప్రసాద్



**తెనాలి, మేజర్ న్యూస్ :**

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయనున్నట్లు శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. రూరల్ మండలం హాఫ్ పేట, తెనాలి పట్టణం లోని 30వ వార్డులో బుధవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు, జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెన్రీ క్రిస్టినా తో కలిసి ఆయన పాల్గొన్నారు. వృద్ధులకు వికలాంగులకు పలువురు పార్టీ నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజన్న ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. వనరులు పరిమితంగా ఉన్నప్పటికీ సంక్షేమాన్ని అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జీఎస్టీ తగ్గింపు చారిత్రాత్మక నిర్ణయం అని దానివలన పేదలకు కూడా భారం తగ్గుతుందని అన్నారు. కరెంటు బిల్లుల తగ్గింపు మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ పథకం వంటివి ఎన్నో అమలు చేయడంతో పాటు రైతులకు గతంలో రూ. 13,500గా ఉన్న సాయాన్ని రూ. 20 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ హెన్రీ క్రిస్టినా మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు పెన్షన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక సిద్ధం చేస్తున్నట్లు అందులో భాగంగా తొలి విడతలో 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్, కౌన్సిలర్ కే జైపాల్ ,పట్టణ టిడిపి అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్ పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోడెల స్టేడియం, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావు పేట మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు డా.కోడెల శివప్రసాద్ స్టేడియం, ఏరియా ఆసుపత్రిలను తనిఖీ చేశారు. స్టేడియంలో వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్ లతో పాటూ మరిన్ని ఆటలు ఆడేందుకు నిర్మాణాలు చేపట్టాలని శాప్ అధికారులను ఆదేశించారు. ఔత్సాహిక క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు స్టేడియంలో ఉండేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు క్లాక్ టవర్ వద్దనున్న ఏరియా ఆసుపత్రిని నూతన భవనానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖాళీగా ఉన్న రేడియాలజిస్ట్ పోస్టుపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్ పర్సన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు, ఆర్డీవో మధులత, డిఎంహెచ్వో రవి, డీసీహెచ్ఎస్ ప్రసూన దేవి తదితరులు పాల్గొన్నారు.





















# నేరాల నియంత్రణ పట్ల ప్రత్యేక దృష్టి సారించండి

**– గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు "తెనాలి మరియు సౌత్ పోలీస్ సబ్ డివిజన్ల గురించి అవగాహన కొరకు సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం సమావేశం జరిపారు. ఈ సందర్భంగా తెనాలి డిఎస్పీ జనార్ధన్, సౌత్ డిఎస్పీ భానోదయ తమ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల గురించి, శాంతి భద్రతల పరంగా వాటి యొక్క ప్రాముఖ్యతల గురించి, సంబంధిత పోలీస్ అధికారుల గురించి ఎస్పీకి వివరించడం జరిగింది. పోలీస్ స్టేషన్ల పరిధిలోని సున్నితమైన ప్రాంతాల(గ్రామాలు/వార్డులు)గురించి, అక్కడ శాంతి భద్రతల పరిస్థితుల గురించి, నమోదవుతున్న కేసులు(నేరాలు) గురించి కూడా తెలిపగా, నేరాల కట్టడికి ధృఢ ప్రణాళికలు రూపొందించాలని, పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. అదే విధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల గురించి, వారిపై ఉన్న కేసుల గురించి తెలపగా వారిపై క్షేత్ర స్థాయి నిఘా పెట్టి, వారు కొత్తగా నేరాల్లో పాల్గొనకుండా తగిన రీతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు భరోసా కల్పించే విధంగా పోలీస్ శాఖ పట్ల వారికి సానుకూల దృక్పథం పెంపొందే విధంగా ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని అన్నారు.

# అన్నా క్యాంటీన్లో పర్యవేక్షణ తప్పనిసరి : పులి శ్రీనివాసులు




**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో ఆహార సరఫరా సమయాలల్లో పర్యవేక్షణ కోసం విధులు కేటాయించిన వార్డ్ సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షణ చేసి, ఏమైనా లోపాలు గుర్తిస్తే నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం బస్టాండ్ సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, మౌలిక వసతులు కల్పించేలా పర్యవేక్షణ కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శులను కేటాయించామని, వారు నిర్దేశిత సమయంలో క్యాంటీన్లో ఉండాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# జీఎస్టీ ఉపయోగాలు అందరికీ తెలియజేయాలి : ఓబులేసు




**గుంటూరు మేజర్ న్యూస్ :** జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఏ రంగాల్లో ఎంత మేలు జరుగుతోందన్నది స్పష్టంగా అర్థమయ్యేలా తెలియచేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు మెప్మా ఆర్పీలను ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జీఎస్టీ 2.0 పై మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని గణనీయంగా తగ్గించిండం ద్వారా దేశంలో పేద మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, దేశ ఆర్ధిక వ్యవస్థ కూడా మెరుగుపడుతుందన్నారు. మెప్మా ఆర్పీలు సూపర్ జి. యస్. టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక బృంద సభ్యులకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. ఇప్పటికే నగరంలో ప్రజలకు తెలిసేలా జీఎస్టీ తగ్గింపు పై హోర్డింగ్స్ ఏర్పాటు చేసి, కరపత్రాలను కూడా పంచుతున్నామని తెలిపారు. అనంతరం లక్ష్మీపురం మెయిన్ రోడ్‌లోని సోనోవిజన్ షోరూమ్ లో అదనపు కమిషనర్, అధికారులు జీఎస్టీ తగ్గింపుపై వినియోగదారులకు తెలియచేస్తూ కరపత్రాలు పంచి, తగ్గింపు ధరలతో కూడిన బోర్డ్ లను ఏర్పాటు చేయాలని షోరూమ్ నిర్వహకులకు తెలిపారు. కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ అనసూయ, నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ బి. శ్రీనిసరావు, రెవెన్యూ అధికారి రవి కిరణ్ రెడ్డి, మెప్మా సిఎంఎంలు, సిఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే జీవించే ప్రజా నాయకుడు లేళ్ళ అప్పిరెడ్డి : కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, రోషన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజల కోసమే జీవించే ప్రజా నాయకుడు లేళ్ళ అప్పిరెడ్డి అని కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్ కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పని చేసే పేదల పెన్నిధిగా అభివర్ణించారు. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నేతృత్వంలో శాసన మండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలు గుంటూరులో ఘనంగా కొనసాగుతున్నాయి. విద్యార్థి నేతలు అరుణ్, గోపి ఆధ్వర్యంలో బుధవారం సీతమ్మ కాలనీలో నిరుపేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్ మాట్లాడుతూ, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా నేనున్నానని ముందుకొచ్చి వారి సమస్యను సొంత సమస్యగా భావించి, దాన్ని తన భుజస్కంథాలపై మోస్తూ.. వారికి అండదండగా నిలుస్తూ... వారిలో బ్రతుకు పట్ల కొండంత భరోసా నింపే అనితరసాధ్యుడు లేళ్ళ అప్పిరెడ్డి అని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను చిరునవ్వుతో ఎదుర్కొంటూ ఆయన ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కష్టపడి పనిచేసే వారిని గుర్తించి పైకి తేవడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు వినోద్, గంటి, రవి, జగదీష్, బాజి, సాజిద్, రాజేష్, అజయ్, కరీం, కిరణ్, బాబి, తేజ, వీరాస్వామి, హొసన్న తదితరులు పాల్గొన్నారు.



# తెనాలి వైద్యశాలకు మార్చురి వ్యాన్ ను ఉచితంగా అందించిన హార్వెస్ట్ ఇండియా సంస్థ

**– కత్తెర దంపతుల సేవలు అభినందనీయం అన్న ఆలపాటి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పార్థివ దేహాన్ని సగౌరవంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా వారి బంధువుల వద్దకు చేర్చేటువంటి వినూత్న సేవ కార్యక్రమాన్ని చేపట్టిన హార్వెస్ట్ ఇండియా సంస్థ అభినందనీయమని కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలి జిల్లా వైద్యశాలలో బుధవారం హార్వెస్ట్ ఇండియా ఆధ్వర్యంలో కత్తెర దంపతులు డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా మార్చురీ వ్యానును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలపాటి మాట్లాడుతూ తమకు అయినవాళ్ళు వైద్యశాలలో మృతి చెందితే పార్థివ దేహాన్ని తరలించుకునే స్తోమత లేని వారు కూడా ఉన్నారని, అటువంటి వారికి హార్వెస్ట్ ఇండియా సంస్థ ఈ వ్యానులు బహుకరించడం అభినందనీయం అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టటం కత్తెర దంపతులకే చెల్లుతుందన్నారు. పార్థివ దేహాన్ని సగౌరవంగా ఎటువంటి ఖర్చులు లేకుండా వారి ఇంటికి చేర్చేందుకు ఏర్పాట్లు చేయడం ఇంతవరకు ఎవరు చేయలేదన్నారు. మార్చురీ వ్యానును వైద్యశాలకు అందించడమే కాకుండా మెయింటినెన్స్ ఛార్జీలు కూడా హార్వెస్ట్ ఇండియా సంస్థ భరిస్తుందని వెల్లడించారు. ఇది పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ చాలామంది పేదలు చనిపోయిన వ్యక్తి పార్థివ దేహాన్ని తీసుకెళ్లటానికి ఎంతో ప్రయాసలు పడుతున్నారని, దీనిని గమనించి ఈ మార్చురీ వ్యాన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి ఒక వ్యాన్ ను అందించే ఆలోచన



చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ పి. సౌభాగ్య వాణి మాట్లాడుతూ పార్థివ దేహాన్ని తరలించేందుకు ఎంతో ఉపయోగపడే మార్చురీ వ్యానును వైద్యశాలకు అందించటం సంతోషంగా ఉందన్నారు. అందించడమే కాకుండా పూర్తి మెయింటెనెన్స్ కూడా హార్వెస్ట్ ఇండియా సంస్థ భరించటం సంతోష దాయకం అన్నారు. తొలుత మార్చురీ వ్యాన్ పత్రాలను ఆలపాటి చేతుల మీదగా సూపరిండెంట్ సౌభాగ్యవాణికి కత్తెర దంపతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు మాస్ వ్యవస్థాపకుడు సుద్ధపల్లి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి నలుకుర్తి రమేష్, మహమ్మద్ కుదూష్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, హరికృష్ణ, పినపాటి సురేష్ బాబు ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొవ్వ డేవిడ్, అనే రవీంద్ర, కొండముది బోసు, రావూరి సతీష్, గండి కోటేశ్వరరావు, కోట్ల దిలీప్ ,ఏలియా, చందు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఒక వాక్యం, ఓటమి ఒక పాఠశాల

**– విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**
**– ముగిసిన 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు**
**– క్రీడాకారులకు రూ. 30 లక్షల ప్రైజ్‌మనీ అందజేత**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** క్రీడాకారులకు గెలుపు ఒక వాక్యం, ఓటమి అనేది ఒక పాఠశాల లాంటిదని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహించిన "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" బుధవారం ఘనంగా ముగిసాయి. చివరిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ చదరంగం బోర్డుపై ముప్పై రెండు గుళికలతో ఆడే ఈ ఆటలో ప్రతి కదలిక ఒక ఆలోచన, ప్రతి తప్పు ఒక పాఠం, ప్రతి విజయము ఒక క్షణికానందమన్నారు. గెలిచిన ఆటగాడి పేరు చెప్పడం సరిపోతుంది. "అతను గెలిచాడు" అని ఒక వాక్యంతో చెప్పేయవచ్చు. అది ఒక గౌరవం, ఆనందం, మధుర జ్ఞాపకం. కానీ గెలుపు అంతటితో ముగిసిపోతుంది. ఓడిన ఆటగాడి కథలో మాత్రం ఎన్నో పాఠాలు దాగి ఉంటాయి. ఎక్కడ పొరపాటు జరిగిందో, ఏ కదలికలో వ్యూహం బలహీనమైందో, ఎలా మారుస్తే తర్వాతి సారి విజయం సాధించగలమో తెలుసుకునే అవకాశం ఓటమి ద్వారా వస్తుంది. ఓటమి అనేది వెనకడుగు కాదు, అది ముందడుగుకు సిద్ధం చేసే ఒక అనుభవ యాత్రని పేర్కొన్నారు. ఆటలో గెలిచిన వారికి శుభాకాంక్షలు చెప్పడం సహజం. కానీ ఓడిన వారినీ అభినందించడం చాలా ముఖ్యమన్నారు. ఎందుకంటే వారు ధైర్యంగా బరిలో నిలబడ్డారు, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. క్రీడలో గెలిచినా, ఓడినా – ఇద్దరికీ చప్పట్లు కొట్టాలి. అదే నిజమైన స్పోర్ట్స్ స్పిరిట్ అని తెలియజేసారు. ప్రతి ఓటమి ఒక పాఠం. ఆ పాఠం ద్వారా వచ్చే సారి మెరుగ్గా ఆడగలమనే విశ్వాసం పెరుగుతుందన్నారు. అనుభవం ఆటగాడిని మరింత బలపరుస్తుందని, ఒక మ్యాచ్ ఓడిపోవడం అంటే కెరీర్ ముగిసిపోవడం కాదన్నారు. అది కొత్త వ్యూహాలకు, కొత్త ఆలోచనలకు, కొత్త విజయాలకు మొదలు మాత్రమేనని అభిప్రాయపడ్డారు. చదరంగం వంటి మేధో క్రీడల్లో విజయాలు సాధించడం ఎంత గొప్ప విషయమో, అదే సమయంలో విద్యను సమాంతరంగా కొనసాగించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఆటలో మాత్రమే కాకుండా, జీవితంలోనూ ఒక బలమైన పునాది ఉండాలన్నారు. విద్య వల్లే ఆటగాడికి భవిష్యత్తులో మరింత అవకాశాలు వస్తాయన్నారు. క్రీడల్లో మెరుగ్గా రాణించేటటువంటి విద్యార్థులకు తమ యూనివర్సిటీలో 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తామన్నారు. అదే విధంగా తమ వర్సిటీ విద్యార్థులకు ఎవరైన కోచింగ్ ఇవ్వాలనుకుంటే వారికి ఉద్యోగ అవకాశాలను కూడా ఇస్తామన్నారు.

**62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల విజేతలు...**

**మొదటి స్థానం :** తమిళనాడుకు చెందిన గ్రాండ్ మాస్టర్ ఇనియన్ పా కు రూ. 6,00,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**రెండవ స్థానం :** కేరళకు చెందిన 15 ఏళ్ల ఇంటర్నేషనల్ మాస్టర్ హెచ్ గౌతమ్ క్రిష్ణకు రూ. 5,00,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**మూడవ స్థానం:** పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ శశికిరణ్ క్రిష్ణణ్‌కు రూ. 4,00,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**నాలుగవ స్థానం :** రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ ఆయుష్ శర్మకు రూ. 3,00,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**ఐదవ స్థానం :** రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ ఆరోన్యక్ ఘోష్‌కు రూ. 2,50,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**ఆరవ స్థానం :** పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ గుప్త అభిజీత్‌కు రూ. 2,50,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.



**ఏడవ స్థానం :** తెలంగాణకు చెందిన విఘ్నేష్ అద్వైత్ వేములకు రూ. 2,00,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**ఎనిమిదవ స్థానం:** పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబుకు రూ. 2,00,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**తొమ్మిదో స్థానం :** రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ జే. దీపన్ చక్రవర్తికు రూ. 1,50,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

**పదో స్థానం :** కర్ణాటకు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ వియాని ఆంటోనియోకు రూ. 1,50,000 నగదు బహుమతి, మెమొంటో అందించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ ఎస్. రవితేజకు, ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ సాహు శేఖర్ చంద్రకు ప్రత్యేక బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటార్ ఆర్. అనంత రామ్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ సీహెచ్ ఏ ఆర్‌కే వర్మ, ఆలిండియా చెస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ ముయాంటీయా, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సెక్రటరీ కే. జగదీష్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కేవీవీ శర్మ, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.